జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

సోమ వారం 28.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-35 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

అవినీతిని నిర్మూలించు ప్రగతిని సాధించు




ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ - 1064 -104

Anti-Corruption Bureau, Telangana State
అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయం
రోడ్ నెంబర్ 12, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034
ఫోన్ నెంబర్ : 040-23251555, 9440446126
ఈ-మెయిల్ : dg_acb@telangana.gov.in

## పేదలను దోచుకునే పనిలో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### విద్యుత్ సంక్షోభం రావడానికి కారణం టీఆరెస్ ప్రభుత్వమే :టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

- 30న మండల- నియోజకవర్గ కేంద్రాల్లోని ఏఈ, డీఈ ఆఫీస్‌ల ముందు నిరసన
- 31న మహిళా కాంగ్రేస్ ఆధ్వర్యంలో గ్యాస్ ధర పెంపుపై ఆందోళన
- ఏప్రిల్ 4న అన్ని మండల కేంద్రాలలో ర్యాలీలు- కేసీఆర్- మోడీ దిష్టిబొమ్మల దగ్నం కార్యక్రమం.
- ఏప్రిల్ 5న కలెక్టర్ కార్యాలయల ముందు నిరసన- ముట్టడి.
- ఏప్రిల్ 7న విద్యుత్ సౌధ- పౌర సరఫరా ఆఫీస్ ల ముట్టడి

**హైదరాబాద్, మార్చి 28 (అక్షర వెలుగు):** పెట్రోల్- డీజిల్ ధరల పెంపుపై ఒకరి తప్పును ఇంకొకరు కప్పిపుచ్చుకుంటున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... పేదలను దోచుకోవడమే పనిగా కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయి. విద్యుత్ చార్జీలు పెంచి 12వేల కోట్ల రూపాయలను రాష్ట్రప్రజలపై కేసీఆర్ ప్రభుత్వం భారం మోపుతోంది. విద్యుత్ సంక్షోభం రావడానికి కారణం టీఆరెస్ ప్రభుత్వమే. ఉచితాల పేరుతో ఎన్నికల హామీలు ఇవ్వడం వల్లే...విద్యుత్ సంస్థలకు బకాయిలు ఏర్పడ్డాయి. కొంతమంది ప్రభుత్వంలో ఉన్న పెద్దమనుషులు విద్యుత్ బిల్లు ఎగవేత వల్ల 6వేల కోట్ల నష్టం ఏర్పడింది. ఒక చేత్తో ఉచితం ఇస్తున్నాం అంటూనే- మరో చేత్తో విద్యుత్ భారం మోపుతోంది. ఎన్నికలు ఉన్నప్పుడు డీజిల్- పెట్రోల్ ధరలు నాలుగున్నర నెలలు పెరగలేదు- ఎన్నికల ఫలితాలు రాగానే మళ్ళీ ధరలు పెరుగుతున్నాయి. ఎన్నికల కోసం మాత్రమే పెట్రోల్- డీజిల్- గ్యాస్ ధరలు పెరగకుండా ఐదు నెలలపాటు ఆపారు. బీజేపీ కోణంలో జీడీపీ అంటే గ్యాస్-డీజిల్-పెట్రోల్ ధరలు పెంచడమా అని ప్రశ్నించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ధరలు పెంచారు- మళ్ళీ వాళ్లే రోడ్లపై ధర్నాలు చేస్తున్నారు. విద్యుత్ చార్జీలు పెంచడం- గ్యాస్ ధరలు పెంచడం సమన్వయం తోనే జరిగాయని అన్నారు.





యాదాద్రి ఆలయ మహాకుంభ సంప్రోక్షణకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం యాదాద్రి లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ,యాదాద్రి దేవాలయ ప్రత్యేక అధికారి గావోజి కిషన్ రావు తదితరులు.

## తెలంగాణ పై కేంద్రం కక్ష గట్టి రైతాంగం పొట్టగొడుతోంది

### ప్రభుత్వ విప్ బాల్క సుమన్




**హైదరాబాద్, మార్చి 28 (అక్షర వెలుగు):** బీజేపీ నేతలు బుద్ధి లేకుండా అవగాహన లేకుండా మాట్లాడుతున్న తీరును ఖండిస్తున్నామని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ధాన్యం సేకరణపై కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాల్సింది పోయి దుర్మార్గం గా వ్యవహరిస్తోంది. ధాన్యం సేకరణ పై పరిష్కారం దిశగా మేము ఆలోచిస్తుంటే బీజేపీ నేతలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు. తెలంగాణ పై కేంద్రం కక్ష గట్టి రైతాంగం పొట్టగొడుతోంది. పీయూష్ గోయల్ వ్యాఖ్యలను బీజేపీ నేతలు ఖండించాల్సింది పోయి వెనకేసుకు వస్తుండటం శోచనీయం. బండి సంజయ్ పీయూష్ గోయల్ వ్యాఖ్యల వీడియో అడగడం హాస్యాస్పదం. తెలంగాణ ఆత్మగౌరవాన్ని పీయూష్ గోయల్ దెబ్బ తీశారని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. కేంద్రం పై పోరాటాన్ని ఉధృతం చేస్తామని, ఇప్పటికే పంచాయతీ తీర్మానాలు చేసి కేంద్రానికి పంపుతున్నామని అన్నారు. రైతులను యాసంగిలో వరి వెయ్యాలనీ కొనిపిస్తామని బీజేపీ రెచ్చ గొట్టింది. ఇపుడు మాత్రం ధాన్యం కొనాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని బీజేపీ నేతలు మాట మారుస్తున్నారు. ఏక్కడా లేని సమస్య రాష్ట్రంలోనే ఎందుకొస్తుందని బీజేపీ నేతలు పదే పదే అంటున్నారని అన్నారు. తెలంగాణ లో రైతుల కోసం కేసీఆర్ చేపట్టిన చర్యలతో అన్న పూర్ణ తెలంగాణ గా అవతరించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం సమావేశంలో మాట్లాడారు.

## ఒక సామాన్యుడి సృజనాత్మకతకు మంత్రి ఎర్రబెల్లి ప్రోత్సాహం

గ్రామీణ రచయిత రాసిన పాట కు ప్రత్యేక రూపకల్పన

వీడియో సాంగ్ చేయించి, విడుదల చేసిన మంత్రి దయాకర్ రావు

మంత్రి ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపిన బొల్లికొండ సంపత్



**హైదరాబాద్, మార్చి 28 (అక్షర వెలుగు):** ఒక సామాన్యుడి సృజనాత్మకత కు అబ్బుర పడిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు, అతడిని ప్రోత్సహిస్తూ, అతడు శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి కోసం రాసిన పాటను ప్రత్యేకంగా రూపొందింప చేసి, విడుదల చేశారు. మట్టిలో మాణిక్యం ను వెలుగులోకి తెచ్చారు. మంత్రి ఔదార్యానికి పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం కంటాయ పాలెం గ్రామానికి చెందిన ఆ రచయిత సంపత్ కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎంతో భక్తశ్రద్ధలతో బొల్లికొండ సంపత్ రాసిన, ప్రముఖ గాయకుడు ధనుంజయ్ పాడిన ఈ పాట ఆబాలగోపాలాన్ని అలరించే విధంగా ఉందన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమక్షంలో టీఆర్ఎస్ లో చేరిన నిజామాబాద్ బీజేపీ కార్పొరేటర్లు



**హైదరాబాద్, మార్చి 28 (అక్షర వెలుగు):** కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు టీఆర్ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. శనివారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కు చెందిన బీజేపీ పార్టీ 39 వ డివిజన్ కార్పొరేటర్ నిచ్చేంగు లత క్రిష్ణ, 44 వ డివిజన్ కార్పొరేటర్ బైకాన్ సుధా మధు ఎమ్మెల్సీ కవిత సమక్షంలో టీఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్సీ కవిత గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కేసీఆర్ పాలనలో విద్య, వైద్యం పూర్తిగా నిర్లక్ష్యం

### సోమ్‌నాథ్ భారతి వరంగల్ పర్యటన

వచ్చే నెల న్యాయ పాదయాత్ర ● ఆప్ సెర్చ్ కమిటీ ఛైర్మన్ ఇందిరా శోభన్



**వరంగల్, మార్చి 27 (అక్షర వెలుగు):** తెలంగాణలో అవినీతి, మాఫియా రాజకీయాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఉద్యమిస్తుందని ఆప్ సౌత్ ఇండియా ఇంచార్జి సోమ్ నాథ్ బార్తి అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లాలో పర్యటించిన సోమ్ నాథ్ బార్తి, హన్మకొండ, నర్సంపేట నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించి, జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హన్మకొండలో తాళ్లపల్లి సురేష్ గౌడ్, నర్సంపేటలో నవీన్ రెడ్డి సోమ్ నాథ్ బార్తి సమక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ చేరారు. అనంతరం సోమ్ నాథ్ బార్తి మీడియాతో మాట్లాడారు. డిల్లీ తరహాలో పాలన అందించడానికి మీ బిడ్డగా తెలంగాణలో అడుగుపెడుతున్న కేజ్రీవాన్ ను అక్కున చేర్చుకొని, ఆదరించాలని కోరారు. సహజ వనరులు, మానవ వనరులు పుష్కలంగా ఉన్న తెలంగాణలో ఇంకా రైతులు, నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. 60 ఏళ్లు కొట్లాడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నది దీని కోసమేనా.. అని ప్రశ్నించారు. తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షలు, ప్రజల ఆశయాలకు విరుద్ధంగా కేసీఆర్ పరిపాలన కొనసాగుతుందని విమర్శించారు. ఏడేళ్ల పాలనలో విద్య, వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ ఫలాలు కేవలం కేసీఆర్ కుటుంబానికి దక్కాయని అన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణలో అమరుల కుటుంబాలను ఆదుకోవడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ పరిస్థితి మారాలంటే మీ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని నిజం చేసేందుకు కేజ్రీవాల్ సిద్ధంగా ఉన్నారని అన్నారు. వచ్చే నెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చేపట్టనున్న న్యాయ పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సామాన్యుడికే అధికారం అనే నినాదంతో ఉద్యమిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీని ఆదరించాలని తెలంగాణ ప్రజలకు సోమ్ నాథ్ బార్తి విజ్ఞప్తి చేసారు. ప్రత్యేక తెలంగాణ రాష్టం వస్తే బతుకులు బాగుపడతాయని అనుకుంటే..మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రజలను వంచించారని ఆప్ తెలంగాణ సెర్చ్ కమిటీ చైర్ పర్సన్ ఇందిరాశోభన్ అన్నారు. ఈ పరిస్థితి మారాలంటే..ఆమ్ ఆద్మీ పార్టీ రావాలన్నారు. తెలంగాణ పేరు చెప్పి దుష్ట రాజకీయాలు చేస్తున్న కేసీఆర్ ను గద్దె దించే సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణలోని మేధావులు, విద్యావంతులు, యువకులు, విద్యార్థులు, మహిళలు ఒకసారి ఆలోచించాలని కోరారు. ఇప్పటికే పెద్ద ఎత్తున ఆమ్ ఆద్మీ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె చెప్పారు. నిరంతరం ప్రజా సేవలో ఉండే ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రజలను ఆమె కోరారు. రాబోయే రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని ఇందిరాశోభన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెర్చ్ కమిటీ సభ్యులు రామ్ గౌడ్, సయ్యద్ గఫ్ఫర్, తాళ్లపల్లి సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద డాక్టర్ విద్యార్థి


నల్లగొండ జిల్లా, మునుగోడు మండలం, చల్మడ గ్రామంలో నివసిస్తున్న గాదెపాక అంజయ్య లారీ డ్రైవర్‌గా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భార్యా తన ముగ్గురు కూతుర్లను పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. తన పెద్ద కుమార్తె గాదెపాక ప్రశాంతి ఆది నుంచి చదువుపట్ల ఆసక్తితో మెరుగైన ప్రతిభను కనబరుస్తుంది. చదువుతోపాటు సెలవులలో కూలీపనులు చేస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా నిలుస్తుంది. మొదటి నుంచి చదువులో అత్యంత ప్రతిభను కనబరిచే ప్రశాంతి నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ గౌలిదొడ్డిలో నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంది. నీట్ పరిక్షలో రాష్ట్ర స్థాయి ర్యాంకు 4134 సాధించింది ప్రశాంతి. ఇంతవరకు బాగానే ఉంది కాని, ప్రస్తుతం అంజయ్య కుటుంబం రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితిలో తన కూతురు ఎంబీబీఎస్ సీటు సాదించినా చదివించలేని పరిస్థితిలో అంజయ్య ఉన్నాడు. అడ్మిషన్ కొరకు 2,50,000ల రూపాయలు చెల్లించి అడ్మిషన్ తీసుకొని సీటు పదిలం చేసుకొకపోతే చదువుల తల్లి ప్రశాంతి డాక్టరు విద్యను అభ్యసించడం కష్టమే.





**నల్లగొండ, మార్చి 27 (అక్షర వెలుగు):** చల్మెడ గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన గాదెపాక ప్రశాంతి తన డాక్టర్ విద్యను కొనసాగించేందుకు ఆర్థిక సహాయం కోరుతుంది. ఈ పేదింటి దళిత విద్యార్థినికి మనసున్న మహానుబావులు, దయా హృదయులు, దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకొని తన చదువును కొనసాగించేలా తోడ్పడాలని ప్రశాంతి వేడుకుంటుంది. వివరాలలోకి వెళితే గాదెపాక అంజయ్యకు ముగ్గురు కుమార్తెలు, పెద్ద కూమార్తె గాదెపాక ప్రశాంతి. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించి ప్రభుత్వం కల్పించిన గౌలిదొడ్డిలో నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని 2021 నీట్‌లో 4134 ర్యాంక్‌ను సాధించి, మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ వైద్య కళాశాలలో సీటు వచ్చినప్పటికి ఈ నెల 30.3.2022లోగా రెండు లక్షల యాభై వేల రూపాయల ఫీజు చెల్లించకపోతే సీటు తక్కే పరిస్థితి లేదు. ఈ సందర్భంగా గాదెపాక ప్రశాంతి మాట్లాడుతూ.. ఎంబీబీఎస్ సీటు సాదించుకున్నాను కాని ఫీజు చెల్లించలేక చదువు ఆగిపోయే ప్రమాదం ఉందని, దాతలు, సహృదయులు నా చదువుకు సహాయం చేసి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నట్లు తెలిపింది. తండ్రి అంజయ్య మాట్లాడుతూ డాక్టర్ సీటు సాధించిన నా కుతురును చదివించడానికి డబ్బులు లేవని, దయా హృదయులు ఆపన్న హస్తం అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

> తన ఉన్నత చదువులకు పేదరికం అడ్డువచ్చింది. డాక్టర్ అవ్వాలనే తన కోరిక, తపన నీట్‌లో 4134వ ర్యాంక్ సాధించేలా చేసింది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకొని, ప్రభుత్వం కల్పించిన గౌలిదొడ్డిలో నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని, తన తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా కూలిపనులు చేస్తూ, తన ప్రతిభను కనబరిచిన నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థిని గాదెపాక ప్రశాంతి ఆర్థిక సాయంకోసం ఎదురుచూస్తుంది.
>
> సెల్ నెం. 9948697623




**సహాయం కోసం బ్యాంకు ఖాతా వివరాలు**

Gadepaka Prshanthi D/o Anjaiah
Canara Bank
A/c: 110037768611
Ifsc code: CNRB0001877
Branch: Kompally

Phonepay (or) Googlepay: 9948697623

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రజలదే !

దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టాం. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డు కునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశు భ్రత ముఖ్యమని హెచ్చరిస్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలురాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కరోనాతో గత రెండేళ్లపాటు పరిశుభ్రత, పారిశు ద్ధ్యానికి పెద్దపీట వేశారు. పరిసరాల ను ఎప్పటి కప్పుడు క్లీన్ చేయిం చారు. వీధులను శానిటైజ్ చేసే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు.

ఎడిటర్

## బిజెపిలో చేరబోతున్నా వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు యువకులు



**కందుకూరు, మార్చి 27 (అక్షర వెలుగు):** సోమవారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం లో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు యువకులు భారీ సంఖ్యలో బిజెపిలో చేరబోతున్నారని దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మంద పాండు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో చేరనున్నారు. కావున బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు వివిధ మోర్చా నాయకులు సర్పంచులు ,ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లు, కార్పొరేటర్లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు భారీ ఎత్తున హాజరుకావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ సర్పంచ్ నరసింహా మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నడ్డి విజయ్ కుమార్



**ఇబ్రహీంపట్నం, మార్చి 27 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని యాచారం మండల పరిధిలో గల సింగారం గ్రామం మాజీ సర్పంచ్ నరసింహ మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని సింగారం గ్రామ వార్డు నెంబర్ నడ్డి విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మొదటి నుండి చివరి వరకు కాంగ్రెస్ పార్టీన్ని వీడకుండా ఎన్నో వేల మందికి స్ఫూర్తిదాయకంగా కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనాన్ని తెలియజేశారని ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన పార్టీకి చేసిన సేవలు గొప్పవన్ని అన్నారు.

## ఎమ్మెన్నార్ ఐపీఎల్-2 టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి 27 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మల్రెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో అతిపెద్ద క్రికెట్ టోర్నమెంట్, తెలుగు రాష్ట్రాలలో ఇంత పెద్ద క్రికెట్ టోర్నమెంటు ఎక్కడ కూడా నిర్వహించలేదనీ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్ ఎన్ ఆర్ ఆర్, ఐ పి ఎల్ -2 క్రికెట్ టోర్నమెంట్ బొంగ్లూర్ ఎక్స్ రోడ్ జె ఎన్ ఐ టి కాలేజీ లో ఆదివారం రోజు అంగరంగ వైభవంగా కనీ,వినీ ఎరుగని రీతిలో తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి పరుస్తున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఈ ప్రాంత అభివృద్ధి నేత నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంచాల జడ్పిటిసి మల్రెడ్డి నిత్య నిరంజన్ రెడ్డి ఇబ్రహీంపట్నం జడ్పిటిసి భూపతి గళ్ళ మహిపాల్ నియోజకవర్గంలోని పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ చైర్మన్, ఎం ఎన్ ఆర్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి,సర్పంచ్,ఎంపిటిసి లు, ఉప సర్పంచులు, పీ ఏ సీ ఎస్ డైరెక్టర్ లు,వార్డు మెంబర్లు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ స్థాయి అన్ని గ్రామాల క్రికెట్ క్రీడాకారులు మరియు ఎం ఎన్ ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు బాబోయ్ ఎండలు




**నాగార్జునసాగర్, మార్చి 27 (అక్షర వెలుగు):** అక్షర వెలుగు రోజురోజుకు ఎండలు పెరుగు తుండడంతో ప్రజలు మధ్యాహ్నం సమయంలో బయటికి రావడం లేదు, ఆదివారం పైలాన్ కాలనీలో కూరగాయల సంత ఉన్నప్పటికీ ఎండ లకు భయపడి మధ్యాహ్న సమయంలో ఎవరూ రోడ్ల మీదికి రావడం లేదు దీంతో మధ్యాహ్న సమయంలో సంతలో వినియోగదారులు రాకపోవడంతో బోసి పోయినట్లుగా ఉంది

## ఘనంగా కామ్రేడ్ కుంజారామన్న 17వ వర్ధంతి వేడుకలు

స్మారక స్థూపం వద్ద నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క కుటుంబ సభ్యులు



ములుగు, మార్చ్ 27 (అక్షర వెలుగు) ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ మండలం మోకాళ్ళపల్లి గ్రామములో కామ్రేడ్ కుంజా రామన్న గారి 17 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వ హించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభ లో ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తాడిత పీడిత ఆదివాసీ గిరిజనుల కోసం పోరాటం చేసి అసువులు బాసిన పోరాట యోధుడు కుంజా రామన్న అని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి రాష్ట్ర కార్యదర్శి చల్లా నారాయణ రెడ్డి సీతక్క కుమారుడు సూర్య కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానో త్ రవి చందర్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య జాడి వెంకటేశ్వర్లు ఎండీ చాంద్ ఎంపీపీ విజయ రూపు సింగ్ సువర్ణ పాక సరోజన జెడ్పీటీసీ పల్సం పుష్ప లత శ్రీనివాస్ ఈసం రమ సురేష్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి మాజీ మండల అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు ముద్ద బోయిన రాము రేగ కల్యాణి భారతి మాజీ జెడ్పీటీసీ మధుసూధన్ రెడ్డి వెల్దండి వేణు దేవరనేని సుధాకర్ రావు సరంగం యాకయ్య అయ్యోరి యానయ్య మేడం రమణకర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి ఈసర్ ఖాన్ మూరుకుంట్ల నరేందర్, ఎంపీటీసీలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దశదినకర్మకు హాజరై మృతుని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చిన తాటి కృష్ణ




**ములుగు, మార్చి 27 (అక్షర వెలుగు):** మంగపేట మండల కేంద్రంలోని మల్లూర్ గ్రామంలో రావుల కార్తిక్ గౌడ్ హోళీ పండగ రోజున గోదా వరి నది కి స్నేహి తులతో కలిసి స్నా నానికి వెళ్లి ప్రమా వశాత్తూ గోదావరి నదిలో మునిగి మరణించిగా భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇస్తూ అండగా ఉంటానని అన్నాడు ఆదివారం దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ వీరివేంట జిల్లా ఉపాధ్యక్షుడు అల్లే జనార్దన్ మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ నాగూల్ మీరా యువ మోర్చా జిల్లా కార్యదర్శి బొంబోతుల మురళి కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు దంతేన పెల్లి నరేందర్ సీనియర్ నాయకులు చక్రధర్ ఎర్రసింగ్ ఎంగన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదు వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, మార్చి 27 (అక్షర వెలుగు):** ములుగు నియోజక వర్గం లోని కొత్తగూడ మండలం లోని మడే గూడెం గ్రామానికి చెందిన దనసరి సారమ్మ కూతురి వివాహానికి శెట్టి పెల్లి గ్రామానికి చెందిన ఇర్ప పుల్లయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య జాడి వెంకటేశ్వర్లు ఎంపీపీ సువర్ణ పాక సరోజన విజయ రూపు సింగ్ జెడ్పీటీసీ లు పులుసం పుష్ప లత శ్రీనివాస్ ఈసం రమ సురేష్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి



**ములుగు, మార్చి 27 (అక్షర వెలుగు):** ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన కక్కేర్ల చం ద్రకళ - సాంబయ్య గౌడ్ గార్ల కోడలు వివాహానికి హాజరై వధువు వరులను ఆశీర్వదించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి వారి వెంట కిసాన్ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ ములుగు మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు చందా రాము మత్స్యశాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి సీనియర్ నాయకులు శ్యామ్ రావు అనిల్ రెడ్డి దేవరనేని సుధాకర్ రావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వినాయక ఆన్లైన్ సర్వీసెస్ సెంటర్‌ను ప్రారంభించిన కొప్పుల అనిల్ రెడ్డి



**పరిగి, మార్చి 27 (అక్షర వెలుగు):** పరిగి నియోజకవర్గం పూడూర్ మండలం చెనుగోముల్ గ్రామానికి చెందిన యువకుడు కృష్ణ నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక ఆన్లైన్ సర్వీసెస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభించిన తెరాస రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సిఐ శ్రీశైలం గారు, గ్రామ సర్పంచ్ దన్ను, రైస్ ఖాన్, నర్సింహ, యువజన విభాగం అధ్యక్షులు ప్రవీణ్, రవి కుమార్, జహంగీర్, ప్రభు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ ఛైర్మన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు

**హైదరాబాద్, మార్చి 28 (అక్షర వెలుగు):** నగరంలోని కబేళాకు ఆవును విక్రయించారనే ఆరోపణలపై ఆలయ ఛైర్మన్‌పై దబీర్‌పురా పోలీసులు ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్ఐఆర్) నమోదు చేశారు. అఖిల భారత గౌ సేవా ఫౌండేషన్ ప్రతినిధి ఎ.బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఫిర్యాదు మేరకు కొమట్‌వాడిలోని పోచమ్మ ఆలయ ఛైర్మన్ డి.ప్రేమ్‌కుమార్ ఆలయంలోని ఆవును నగరంలోని కబేళాకు విక్రయించారు. ఈ నేరంలో కమిటీ సభ్యుడు ఎడ్ల మహేందర్ కూడా ప్రమేయం ఉన్నట్లు కూడా ప్రస్తావించారు. కేసు నమోదు చేసిన అనంతరం దబీర్‌పురా సబ్ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాసరావు కేసు ఫైల్‌ను దర్యాప్తు. అధికారి బి. సుదర్శన్ యాదవ్‌కు బదిలీ చేశారు, దర్యాప్తు కొనసాగుతోంది. గత నెలలో, గోరక్షకులు పశువులను రవాణా చేస్తున్న వాహనాన్ని వెంబడించి ఆపారు, ఆ తర్వాత ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. గో రక్షకులను కొట్టినట్లు నివేదించబడింది, ఆ తర్వాత విహెచ్‌పి మరియు ఇతర మితవాద హిందూ గ్రూపులు అదే రాత్రి వీధుల్లోకి వచ్చాయి. (మరుసటి రోజు కూడా) కర్మన్‌ఘాట్‌లో గుంపును చెదరగొట్టడానికి వచ్చిన పోలీసులపై కూడా రాళ్లు విసిరినారు. వనస్థలిపురం పోలీసు ఇన్‌స్పెక్టర్‌కు గాయాలయ్యాయి. రెండు పోలీసు కార్లు కూడా ధ్వంసమయ్యాయి, ఆ తర్వాత రాచకొండ కమిషనరేట్‌లోని మీర్‌పేట్ సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లలో మొత్తం ఐదు కేసులు బుక్ చేయబడ్డాయని విస్వసనీయ సమాచారం.

## వక్ఫ్ ఆస్తులపై విచారణ జరపాలని సీబీసీఐడీ అధికారులను ఆదేశించిన హోంమంత్రి



**హైదరాబాద్, మార్చి 28(అక్షర వెలుగు):** రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల్లో పది కమిటీలు వేసిన వక్ఫ్ ఆస్తుల అక్రమ ఆక్రమణలపై సీబీసీఐడీ విచారణ ప్రారంభించినట్లు తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ తెలిపారు. “వక్ఫ్ ఆస్తులను అక్రమంగా ఆక్రమించిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది” అని ఆయన చెప్పారు. విచారణలో పురోగతిని సమీక్షించడానికి మంత్రి తన కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రవిగుప్తా, సీబీసీఐడీ డైరెక్టర్ జనరల్ గోవింద్ సింగ్ పాల్గొన్నారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణపై ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సీరియస్‌గా ఉన్నారని మంత్రి తెలిపారు.10 సీబీసీఐడీని సంబంధిత అధికారులు మంత్రికి తెలియజేశారుతెలంగాణలోని 10 ఉమ్మడి జిల్లాల్లో బృందాలను ఏర్పాటు చేసి విచారణ ప్రారంభించారు. .అక్రమ ఆక్రమణలో ఉన్న వక్ఫ్ ఆస్తుల వివరాలను అందించాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డును ఆదేశించింది. .వక్ఫ్ బోర్డు నుంచి వివరాలు అందిన వెంటనే విచారణ ప్రారంభిస్తామని అధికారులు మంత్రికి తెలియజేశారు. విచారణను ముమ్మరంగా నిర్వహించాలని సీబీసీఐడీ అధికారులను మంత్రి ఆదేశించారు. “అవసరమైతే, చట్టవిరుద్ధమైన ఆక్రమణలో ఉన్న వక్ఫ్ ఆస్తుల గురించి సమాచారం అందించడానికి సాధారణ ప్రజలకు కూడా విజ్ఞప్తి చేయబడుతుంది. రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉందని మంత్రి తెలిపారు..

## విలేజ్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించిన యువ నాయకుడు అనిల్ రెడ్డి

**పరిగి, మార్చి 27 (అక్షర వెలుగు):** మండల పరిధిలోని పెద్ద మాధారం గ్రామంలో పలు గ్రామాల యువకులు సర్పంచ్ ల సహకారం తో కలిసి ఏర్పాటు చేసుకున్న విలేజ్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన తెరాస రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి. టోర్నీ ని ఉద్దేశించి అనిల్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి లీగ్ ను ఏర్పాటు చేయడం ద్వారా లోకల్ టాలెంట్ బయటికి వస్తుందని, ఏర్పాటు చేసిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**వికారాబాద్, మార్చి 26 (అక్షర వెలుగు):** దైవచింతనతో మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని దామగుండం రామలింగేశ్వర స్వామి జాతర, బ్రహ్మోత్సవాలలో పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గుడి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆలయ నిర్వాహకులతో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పుడూర్ మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్, మార్చి 26 (అక్షర వెలుగు):** మాజీ ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి హైదరాబాద్ లోని వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మాజీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గోపాల్ రావు తో కలిసి మాజీ ఎమ్మెల్యే, డి సి సి అద్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి ప్రస్తుత రాజకీయ పరిస్థితులు తదితర అంశాలపై చర్చించారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన

వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్




**వికారాబాద్, మార్చి 27 (అక్షర వెలుగు):** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు వెంకటాపూర్ తండాలో స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ యూత్ అసోసియేషన్ 3వ వార్షికోత్సవం సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ ను వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతోపాటు, శారీరక దేహ దారుడ్యాన్ని పెంచుకోవడానికి కూడా ఉపయోగపడతాయన్నారు. కాబట్టి సమయం దొరికినప్పుడల్లా ప్రతి ఒక్కరూ ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ , అనంతగిరి టీబి ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ దశరథ్ , పిపి రామ్ బకస్, ఎస్ఐ సురేష్ , మహిపాల్ , కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన పినపాక శాసనసభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి27 (అక్షర వెలుగు):** ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం చింతల గుంపు గ్రామానికి చెందిన ముడిగ నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందినటువంటి కార్యకర్త ఇటీవల ప్రమాద వశాత్తు మరణించడంతో వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు గారు.వారి కి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాఫీ లు మరియు పోస్టుమార్టం రిపోర్ట్ లను తెలంగాణ రాష్ట్ర సమితి టీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపడం జరిగింది. అనంతరం మంజూరైన తెలంగాణ రాష్ట్ర సమితి టీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు మంజూరు అయినా రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి కార్యకర్తకు సదుపాయం కల్పించింది. పార్టీ కార్యకర్తల ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త ను పార్టీ అధిష్టానం కంటికి రెప్పలా కాపాడుకుంటు ఉందని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి.

సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మణుగూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం, మర్చి 27(అక్షర వెలుగు):** పెంచిన డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మణుగూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మణుగూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలకు నిరసనగా మణుగూరు సురక్షా బస్టాండ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. పెంచిన డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ధరలు పెంచకుండా ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రో, గ్యాస్ ఉత్పత్తి సంస్థలకు ధరలు పెంచుకోవడానికి అనుమతించిందని, గ్యాస్ పై ఏకంగా 50 రూపాయలు పెంచడంతో రాష్ట్రంలో గ్యాస్ ధర ఏకంగా వెయ్యి రూపాయలు దాటిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంలో 500 రూపాయలు ఉన్న గ్యాస్ ధర ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో 1000 మార్కు దాటింది అన్నారు. ధరలను అదుపులో ఉంచుతా మని చెప్పిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. పెట్రోల్, డీజిల్ ఉత్పత్తి సంస్థలకు రోజువారీగా ధరలను సవరించుకునే అధికారం ప్రభుత్వం ఇచ్చిందని, దాంతో రోజుకు 70, 80 పైసలు చొప్పున పెంచుతూ పోతున్నారని అన్నారు. దీనివల్ల ప్రతి సరుకు రవాణా చార్జీలు పెరిగి, ధరలు పెరుగుతున్నాయన్నారు. పెట్రోల్, డీజిల్ ఉత్పత్తుల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా చెప్పకుండానే ధరలు పెంచుతుంది అన్నారు. చిల్లర సమస్య పేరుచెప్పి ఆర్టీసీ చార్జీలను, విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి ధరలను పెంచుతూ సామాన్యులపై భారం మోపుతున్నారని, బ్రతక లేని స్థితిని కల్పిస్తున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మణుగూరు సబ్ డివిజన్ నాయకులు ఎండీ. గౌస్, వి. జానయ్య, పీ. సంజీవరెడ్డి, యాకయ్య, రాములు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, పాపారావు, సతీష్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31 నుండి ఏప్రిల్ 7 వరకు ఇచ్చిన ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయండి

రాజ్యసభ మాజీ సభ్యులు,వి. హనుమంత రావు




**కరీంనగర్, మార్చి 27 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ ,పెట్రోల్, గ్యాస్, మరియు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలపై ఏఐసిసి/ టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు మార్చ్ 31 నుండి ఏప్రిల్ 7 వరకు ప్రజల పక్షాన చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలను విజ యవంతం చేయాలని మాజీ రా జ్యసభ సభ్యులు వి.హనుమంత రావు (విహైచ్ఆర్), జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వం పెల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ బాధ్యులు మేడిపల్లి సత్యం గార్లతో కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన డీజిల్ ,పెట్రోల్, గ్యాస్, మరియు కరెంట్ చార్జీలపై ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు మార్చి 31న, పెరిగిన సిలిండర్ దరలకు కు నిరసనగా మహిళలు ప్రతి ఇంటి ముందు దప్పు వాయించి సిలిండర్ కు దండ వేసి నిరసన తెలపడం జరుగుతుందని, మరియు పెంచిన విద్యుత్ ఛార్జీల పై ఏఈడిఈ, కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 4న నరేంద్ర మోడీ, కేసీఆర్ దిష్టిబొమ్మలను ఎక్కడి వారు అక్కడే దిష్టిబొమ్మలను దహనం చేయడం జరుగుతుంది. ఏప్రిల్ 5న కలెక్టర్ కార్యాలయాల ముట్టడి మరియు నిరసన తెలపడం జరుగుతుంది. ఏప్రిల్ 7న హైదరాబాదులోని విద్యుత్ సౌధా ముట్టడి కార్యక్రమానికి ముఖ్య నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాను అని అన్నారు. అలాగే రాష్ట్రం కేంద్రం మీద, కేంద్రం రాష్ట్రం మీద నెపం పెట్టకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను, రైతులకు మద్దతుగా ప్రభుత్వాలు వరి ధాన్యాన్ని కొనే వరకు, రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అని అన్నారు. ప్రజల పక్షాన చేపట్టే పలు కార్యక్రమాలను జిల్లా/ మండల/గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని పత్రికా ముఖంగా కోరుతున్నానని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, ఎండి తాజ్ ,కర్ర సత్య ప్రసన్న రెడ్డి ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి ,నిహాల్ హైమద్, మామిడి సత్యనారాయణ రెడ్డి, మల్యాల సుజిత్ కుమార్, కొండ హరీష్, చోటు (సర్వర్) తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ మంజూరుకు కృషిచేసిన ఎంపీ బండి సంజయ్ కుమార్‌కి బిజెపి జిల్లా శాఖ సన్మానం

కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలోకి రుక్మాపూర్ సైనిక్ స్కూల్. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణ రెడ్డి



**కరీంనగర్, మార్చి 27 (అక్షర వెలుగు):** దేశ వ్యాప్తంగా ప్రకటించిన 21 బడుల్లో తెలంగాణ నుంచి రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సైనిక్ స్కూల్ మంజూరు కి కృషిచేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు గంగడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూకరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ఇకమీదట కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో మరింత నాణ్యమైన విద్యను అందించేలా రూపుదిద్దుకోనుందన్నారు. 2020 -21 బడ్జెట్ లో దేశవ్యాప్తంగా వంద సైనిక్ స్కూల్లో ను బలోపేతం చేయాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ అరుదైన అవకాశం రుక్మాపూర్ కు దగ్గడం హర్షించదగ్గ విషయం అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏకైక సైనిక్ స్కూల్ కోసం ఎంపీ బండి సంజయ్ కుమార్ పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. సైనిక్ స్కూల్ మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ లకు, ఏర్పాటుకు కృషిచేసిన బండి సంజయ్ కుమార్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకటరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జానపట్ల స్వామి,కటకం లోకేష్, బండ రమణారెడ్డి, పుప్పాల రఘు, పొన్నాల రాము,కెంచ శేఖర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద వివాహానికి పుస్తె మెట్టెల పంపిణి

వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు మమాడి సుధాకర్ రెడ్డి



**మెదక్, టేక్మాల్ మార్చి 27(అక్షర వెలుగు):** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం లోని చెరువు ముందరి తండా గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దరవత్ బుజ్జి- సర్వాన్ గార్ల కూతురు గీతా వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు మమాడి సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు పంపిణీ చేశారు టేక్మాల్ మండలం లోని నిరుపేద కుటుంబ ఆడపిల్లకు తాను ఎల్లప్పుడు తనకు తోచిన సహాయం చేస్తానని తెలిపారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏల్లుపేట ఉప సర్పంచ్ మల్లేశం, సియం తండా ఉప సర్పంచ్ అనీల్ రాథోడ్, పాండు, సుదర్శన్ చారి, అనిల్ నాయక్, శంకర్, బానిష తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజి విగ్రహానికి భూమి పూజ చేసిన కాదులూరు గ్రామ సర్పంచ్ యాదయ్య



**మెదక్, టేక్మాల్ మార్చి 27(అక్షర వెలుగు):** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాదులూరు గ్రామంలో చత్రపతి శివాజీ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ యాదయ్య హాజరైయ్యారు. ఆయన కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. తను గ్రామంలో ఉన్న యువతకు మరియు చత్రపతి శివాజీ సభ్యులకు తాను ఎల్లవేళల అందుబాటులో ఉంటాను అని అన్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు కోసం ఈరోజు భూమి పూజ కార్యక్రమాని చేసి వచ్చే సంవత్సరం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఘనంగా విగ్రహాన్ని ఆవిష్కరించుకుంటామని ఉత్సవా కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు సర్పంచ్ వార్డు సభ్యుల మద్దతుతో ఈ శివాజీ జయంతి వేడుకలను ఘనంగా విగ్రహాన్ని ఆవిష్కరించుకుంటామని అని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు రాజేందర్,రాము, నరేష్ , అశోక్,గ్రామ పెద్దలు, విశ్వేశ్వర్ ,మల్లేశం,దుర్గయ్య, యాదయ్య,లక్ష్మీనారాయణ,యువకులు, మరియు గ్రామ పాలక వర్గం సభ్యుల తదితరులు పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసరా సరుకుల ధరలను తగ్గించాలి

బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షుడు సామ్రాట్ కిరణ్



**మునుగోడు, మార్చి 27 (అక్షర వెలుగు):** మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుతున్న పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యావసరాల సరుకుల ధరలను పేదలకు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ధరల పెంపకం పై దృష్టి పెట్టాలని పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బి ఎస్ పి నియోజకవర్గ ఇంచార్జి మాలిగ యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా చెప్పకుండానే ధరలు పెంచుతుందని అన్నారు చిల్లర సమస్యలు పేరు చెప్పి ఆర్టీసీ ఛార్జీలను విద్యుత్ చార్జీలను పెంచింది అన్నారు ఇలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటిపడి ధరలు పెంచుతూ సామాన్యులపై భారం అవుతుందని బతకలేని స్థితిని కల్పిస్తున్నారని విమర్శించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ప్రజలను కోరారు కార్యక్రమంలో , నియోజకవర్గ మహిళ కన్వీనర్ కత్తుల పద్మ, జనరల్ సెక్రెటరీ నక్క కృష్ణ , కోశాధికారి కత్తుల పరమేష్ నియోజకవర్గ మీడియా ఇంఛార్జి గండు నాగేంద్రబాబు, మండల కన్వీనర్లు పల్లేటి వినోద్ కుమార్, ఏర్పుల హరీష్, తగరం సుభాష్.బల్కే నర్సింహ,మహేశ్వరం మహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్



**మునుగోడు, మార్చి 27 (అక్షర వెలుగు):** మునుగోడు మండలం పలివెల గ్రామంలో వరి కుప్పల వెంకయ్య అనారోగ్యంతో ఈ మధ్య కాలంలో మరణించినాడు. విషయాన్ని ఆనగంటి కృష్ణ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్‌కి తెలియ జేయడంతో వెంటనే స్పందించి తక్షణ సహాయం కింద 5 వేల రూపాయలను వెంకయ్య కుటుంబ సభ్యులకు ఆదివారం ఎంపీటీసీ చెరుకు కృష్ణయ్య, టిఆర్ఎస్ నాయకుడు ఆనగంటి కృష్ణ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెరుకు సునీత సైదులు, పాల సంఘం చైర్మన్ మాద గోని మల్లయ్య, రూపని గంగాధర్, రూపని మల్లేష్, వరికుప్పల అశోక్, వరికుప్పల శీను తదితరులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్స్ చట్టాలను రద్దు చేయ్యాలని మర్చి 28, 29 జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ఇఫ్టూ నాయకుడు ఎండీ గౌస్ పిలుపు



**భద్రాద్రి కొత్తగూడెం, మర్చి27(అక్షర వెలుగు):** నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవే టీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఈ నెల 28,29 న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో మణు గూరు ఏరియా లోని సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు మణుగూరు ఏరియా నాయకులు ఎండీ గౌస్ పిలుపునిచ్చారు. ఆదివారం ఈ మేరకు సింగరేణి లోని వివిధ డిపార్ట్మెంట్లలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులను ఎనిమిది గంటల పని విధానంలో నుంచి 12 గంటల పని విధానం లోకి మార్చాలని కొత్త చట్టం ద్వారా కుట్ర పన్నిందని దాన్ని కార్మికవర్గం పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని ఆయన కోరారు. కార్మికులను కట్టుబానిసలు గా మార్చాలని చూస్తే కేంద్ర ప్రభుత్వం కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకుడు వి జానయ్య, సంజీవరెడ్డి, యాకయ్య, రాములు, వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, సరస్వతి, దేవి తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మెదక్ డిఎస్పి సైదులు




**మెదక్, టేక్మాల్ మార్చి27(అక్షర వెలుగు):** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం దన్నుర గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా వచ్చిన మెదక్ జిల్లా డీఎస్పీ సైదులు మరియు అమృత్ రావు గార్ల చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాని ఘనంగ ఆవిష్కరించారు అనంతరం పూలమాలలు వేసిన మెదక్ డీఎస్పీ సైదులు అనంతరం ఆయన సమావేశంలో మాట్లాడుతూ భారతదేశం లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ ప్రకారం అందరికీ సమాన హక్కులు కలిపించారు అంబేద్కర్ చూసిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత నడవాలని అన్నారు అదేవిధంగా గౌతమ బుద్ధుడు మొదలుకొని మహాత్మ జ్యోతిరావు పూలే వరకు ఎందరో మహనీయుల పోరాటాల వారసత్వాన్ని వునికి పుచ్చుకుని మనదేశంలో సామాజిక పరివర్తన కోసం తమ జీవిత పోరాటాలను నిర్వహించి మన ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల కు అనేక హక్కులు అధికారాలు సాధించిపెట్టారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మన అందరి తలరాతలు మార్చి దిక్సూచిగా నిలిచారని ఆయన తెలిపారు. అనంతరం విగ్రహ దాత అమృత్ రావు గారికి మరియు మెదక్ జిల్లా డిఎస్పి సైదులు గారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. విగ్రహావిష్కరణ లో ఆటపాటలతో ప్రేక్షకులను కనువిందు చేసిన కళాకారులు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌతమ్. సామాజిక హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ముప్పారం ప్రకాష్. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీరయ్య యాదవ్. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు, మామిడి సుధాకర్ రెడ్డి. జూపాక సుభద్ర ,ప్రముఖ రచయిత. కషపగరి ఇమ్మయ్య (అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత) టేక్మాల్ మండల జడ్పిటిసి సర్వాణి సరోజా మల్లేశం.టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంది భాగయ్య. ఎర్రారం దేవదాస్, బహుజన చైతన్య సమితి, అధ్యక్షుడు. యంఏ సలీమ్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 4 నుండి టిఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉద్యోగాల కొరకు ఉచిత కోచింగ్

టి రామ్మోహన్ రెడ్డి పరిగి మాజీ ఎమ్మెల్యే





**పరిగి మార్చి 27 (అక్షర వెలుగు):** పట్టణ పరిధిలోని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి తన నివాసంలో ఏర్పరచిన పత్రికా సమావేశంలో మా ట్లాడుతూ పరిగి నియోజకవర్గ పేద నిరు ద్యోగులకు లాభం చేకూరే విధంగా అభ్యర్థులకు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్, గ్రూప్-4, ఉద్యోగాలకు టి ఆర్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రముఖ ఐ ఆర్ ఐ ఎస్ ఇ కోచింగ్ సెంటర్ ద్వారా ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ఏప్రిల్ నాలుగో తారీఖు నుండి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత కోచింగ్ ప్రారంభిస్తున్నామని, అభ్యర్థులు రేపటినుండి (28.03.2022) టిఆర్ఆర్ ఆఫీస్ పరిగిలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. వివరాలకు ఆఫీస్ ఇంచార్జ్ అశోక్ రెడ్డి-966871231, నవాజ్-9052414982 నంబర్‌లకు సంప్రదించాల్సిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని పరిగి నియోజక వర్గ నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని టి ఆర్ఆర్ గారు తెలిపారు. గతంలో రెండు సార్లు డి ఎస్ సి, మరియు పోలీస్ ఉద్యోగాలకు నివాసంలో మరియు ఫంక్షన్ హాల్ లో ఉచిత కోచింగ్ తో పాటు మధ్యాహ్న భోజనం టి ఆర్ ఆర్ ట్రస్ట్ ద్వారా అందించామని తెలిపారు. జోనల్ వ్యవస్థలో వికారాబాద్ జిల్లాకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడి చార్మినార్ జోన్లో చేర్చుటకు నిర్ణయించారని తెలిపారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాష్ చంద్ర రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పరశురామ్ రెడ్డి సురేందర్ ముదిరాజ్ ఆంజనేయులు ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ కౌన్సిలర్లు శ్రీనివాస్ సీనియర్ నాయకులు ఆకారపు జగన్ ఆనంద్ విశ్వనాథనము నారాయణ యువజన నాయకులు జగన్ నాగవర్ధన్ సోమా లింగం తదితరులు పాల్గొన్నారు.

శుభం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com తెలుగు దిన పత్రిక

# సినిమా

## బాక్సాఫీస్ బద్దలు ఆర్ఆర్ఆర్ కలెక్షన్ల సునామి



బాక్సాఫీసు బద్దలు అయిపోయింది. ఇది వరకు ఉన్న బాహుబలి రికార్డులను కూడా ఆర్ఆర్ఆర్ మూవీ బ్రేక్ చేసింది. ఇండియన్ సినిమా చరిత్రలోనే ఏ సినిమాకు రాని ఫస్ట్ డే వసూళ్లు ఈ సినిమాకు వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయిన ఈ సినిమా సృష్టిస్తున్న రికార్డులు మామూలుగా లేవు. ఎక్కడ చూసినా ఆర్ఆర్ఆర్ సినిమా గురించే చర్చ ఇప్పుడు సాగుతోంది. ఒక్క రోజులోనే ప్రపంచవ్యాప్తంగా ఆర్ఆర్ఆర్ మూవీ రూ.257 కోట్లు కలెక్ట్ చేసినట్టు తెలుస్తోంది. ఒక్క తెలంగాణ, ఏపీలోనూ వంద కోట్ల కలెక్షన్లు దాటాయట. మరోవైపు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించిన జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ పర్ఫార్మెన్స్‌కు అందరూ మంత్రముగ్ధులు అవుతున్నారు. ఈ చిత్రం బాక్సాఫీస్‌పై కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. టికెట్ రేటు ఎక్కువైనా పర్లేదు కానీ సినిమా చూడటం మాత్రం మిస్ అయ్యేదేలేదంటున్నారు ఫ్యాన్స్. అయితే సినిమాలో ఇద్దరు హీరోల మధ్య స్నేహంతో పాటు సందర్భానుసారంగా ఫైట్ సీన్స్ కూడా ఉన్నాయి. ఈ సన్నివేశాలు చూసినప్పుడు ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకుంటే ఓ అభిమాని మాత్రం కంటికి ధారగా ఏడ్చేశాడు. థియేటర్‌లో ఫ్యామిలీతో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చూస్తున్న ఓ బాలుడు ఎన్టీఆర్ రామ్‌చరణ్‌ను కొట్టే సీన్ రావడంతో వెక్కివెక్కి ఏడ్చాడు. పుట్టి పుణ్యానికే తమ అభిమాన హీరోను కొడుతున్నాడంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు. రామ్‌చరణ్ ఏం చేయలే, అయినా కొడ్తున్నాడు, ఆయన్ను విలన్ చేస్తున్నారు అని తెగ బాధపడ్డాడు.

## యూఎస్‌లో గందరగోళం

### ఆర్ఆర్ఆర్ సగం సినిమానే ప్రదర్శించిన థియేటర్

### మూడు గంటల నిడివి ఉండడంతో గంటన్నరపాటు రన్



ఆర్ఆర్ఆర్ సినిమా నిడివి 3 గంటలా ఒక్క నిమిషం. పెద్ద సినిమానే కానీ.. మూడు గంటలు థియేటర్‌లో సీటుకు అతుక్కుపోయి.. ఈ సినిమాను చూస్తున్నారు జనాలు. ఆర్ఆర్ఆర్ అనే ఊహాలోకంలో విహరిస్తున్నారు. కట్ చేస్తే.. యూఎస్‌లోని ఓ థియేటర్‌లో ఆర్ఆర్ఆర్ సినిమా సెకండ్ హాఫ్‌ను ప్రదర్శించలేదు. కేవలం ఫస్ట్ హాఫ్ మాత్రమే వేసి ఆపేశారు. దానికి కారణం.. సినిమా నిడివి ఎక్కువ ఉండటం. సాధారణంగా యూఎస్‌లో నడిచే హాలీవుడ్ సినిమాల నిడివి గంట నుంచి గంటన్నర మాత్రమే ఉంటుంది. అందుకే.. సినిమా నిడివి ఆధారంగా వాళ్లు షోలను ప్లాన్ చేసుకుంటూ ఉంటారు. ఆర్ఆర్ఆర్ సినిమా విషయానికి వచ్చేసరికి.. అది రివర్స్ అయింది. ఎందుకంటే.. సినిమా నిడివి 3 గంటలు ఉండటంతో ఈ విషయం తెలియక.. ఫస్ట్ హాఫ్ అయిపోగానే సినిమా అయిపోయిందని ఆ థియేటర్ మేనేజ్‌మెంట్ భావించిందట. సెకండ్ హాఫ్ కూడా ఉందని.. దాన్ని కూడా స్క్రీనింగ్ చేయాలని మాకు ఎలాంటి ఇన్‌స్ట్రక్షన్స్ రాలేదు.. అని థియేటర్‌కు సినిమా చూడటానికి వచ్చిన ప్రేక్షకులకు థియేటర్ యాజమాన్యం చెప్పిందట. దీంతో ప్రేక్షకులు ఒక్కసారిగా అవాక్కయ్యారట. ఈ ఘటన యూఎస్‌లోని సినీమార్క్ థియేటర్‌లో చోటు చేసుకుందట. ఫిలిం క్రిటిక్ అనుపమా చోప్రా ఈ ఘటనపై ట్వీట్ చేసింది. దీంతో నెటిజన్లు కూడా అవాక్కవుతున్నారు. ఫస్ట్ హాఫ్ మాత్రమే వేసి సెకండ్ హాఫ్ ఆపేయడం ఏంటి. అదేం థియేటర్ అంటూ నెటిజన్లు ÷ర్ అవుతున్నారు. ఫస్ట్ డే ఫస్ట్ షోకు వెళ్తే ఇలా జరిగిందేంటి అని అనుపమకు తెగ చిరాకేసిందట. చివరకు ఆ థియేటర్ యాజమాన్యం.. సెకండ్ హాఫ్ వేశారో లేదో మాత్రం తెలియదు

## ఆదిపురుష్‌కు సీక్వెల్‌పై ఓం రౌత్ చర్చలు




ఒకే సిరీస్‌లో రెండు మూవీస్ చేయడం అంత ఈజీ కాదు. 'బాహుబలి' సిరీస్‌లో నటించిన ప్రభాస్‌కి ఆ విషయం బాగా తెలుసు. అయినప్పటికీ మరో రెండు సినిమాల సీక్వెల్స్‌లో ప్రభాస్ నటించే అవకాశాలు

కనిపిస్తు న్నాయి. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న 'సాలార్' మూవీ రెండు భాగాలుగా రూపొందనున్న విషయం ఇప్పటికే రివీల్ అయ్యింది. ఇక కొత్తగా 'ఆదిపురుష్'కి కూడా సీక్వెల్ ప్లాన్ చేస్తున్నాడట దర్శకుడు ఓం రౌత్. రామాయణం ఆధారంగా భారీ వీఎఫ్ఎక్స్ వర్క్‌తో రూపొందుతున్న ఈ మూవీ వచ్చే యేడు సంక్రాంతికి విడుదల కానుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతోంది. సీక్వెల్‌కి సంబంధించిన ఐడియాను ఇప్పటికే ప్రభాస్‌కి చెప్పాడట ఓం. ప్రభాస్ పాజిటివ్‌గా రియాక్ట్ అయినట్టు తెలుస్తోంది. ఇక 'రాధేశ్యామ్' ప్రమోషన్స్ కారణంగా ప్రభాస్ నెక్ట్స్ మూవీస్ షూటింగ్స్‌కి బ్రేక్ వచ్చింది. చిన్న సర్జరీ జరగడంతో ప్రస్తుతం స్పెయిన్‌లో రెస్ట్ తీసుకుంటున్న ప్రభాస్, మే నెల నుంచి 'సాలార్' షూటింగ్‌లో జాయినవనున్నాడు. ఈ ఇయర్? ఎండింగ్ కల్లా షూటింగ్ పూర్తి చేసి.. వచ్చే యేడు ఏప్రిల్, జూన్?ల మధ్య రిలీజ్ చేస్తామని రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పారు నిర్మాత విజయ్ కిరగందూర్. సీక్వెల్ గురించి మాత్రం ఆయన నోరు విప్పలేదు. ఇక మారుతి దర్శకత్వంలో ప్రభాస్ ఓ సూపర్ నేచురల్ యాక్షన్ థ్రిల్లర్ చేయబోతున్నాడు. ఇందులో బాలీవుడ్ యాక్టర్ బోమన్ ఇరానీ నటించనున్నట్లు తెలుస్తోంది. ఓ ఇంటి చుట్టూ జరిగే ఈ కథలో ఆయనో దెయ్యం పాత్రలో కనిపిస్తారని టాక్. హీరోయిన్స్‌గా శ్రీ లీల, మాళవికా మోహనన్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. కన్ఫ ర్మేషన్ రావాల్సి ఉంది.

## జానీ మాస్టర్‌కు కాను గిఫ్ట్‌గా ఇచ్చిన సుదీప్

సినిమాలు బాగా ఆడితే దర్శకులకు నిర్మాతలు కాస్ట్లీ గిఫ్ట్స్ ఇస్తుంటారు. ఒక సినిమా హీరోకు మంచి పేరు తెచ్చిపెడితే ఆ హీరో దర్శకుడుకి, ఇతర టెక్నీషియన్లకు గిఫ్ట్‌లు ఇవ్వడం చూస్తుంటాం. తాజాగా ఒక స్టార్ హీరో కొరియోగ్రాఫర్‌కు కాస్ట్లీ కారును గిఫ్ట్‌గా ఇచ్చాడు. ఆ హీరో ఎవరో కాదు కన్నడ స్టార్ సుదీప్ కిచ్చా. తాజాగా సుదీప్ ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు 15లక్షలు విలువైన మహీంద్రా థార్ కారును బహుమతిగా ఇచ్చాడు. సౌత్‌లో ఇప్పుడున్న టాప్ కొరియోగ్రాఫర్లలో జానీ ఒకడు. 'ఢీ అల్టిమేట్ డ్యాన్స్ షో'తో కోరియోగ్రాఫర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన జానీ మాస్టర్ టాప్ కొరియోగ్రాఫర్ల జాబితాలో నిలిచాడు. టాలీవుడ్‌లోని టాప్ స్టార్స్ అందరికి ఈయన కొరియోగ్రఫి అందించాడు. అంతేకాకుండా ఆ స్టార్స్ అందరితో ఎంతో చనువుగా ఉంటాడు. ఈ క్రమంలోనే సుదీప్ నటించిన 'విక్రాంత్ రొన' సినిమాలో ఓ పాటకు కొరియోగ్రఫి అందించాడు. ఇక అప్పటి నుంచి వీళ్ళ మధ్య బాండింగ్ ఏర్పడింది. ఈ క్రమంలోనే సుధీప్, జానీ మాస్టర్‌కు కారును బహుమతిగా ఇచ్చాడు. ఈ సందర్భంగా సుదీప్‌తో జానీ మాస్టర్ కొత్త కారు ముందు నిలుచొని ఫొటోలు దిగారు. ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇటీవలే 'బీస్ట్'లోని రెండు పాటలకు జానీ కొరిగ్రఫి అందించాడు.

## 13న విడుదల కాబోతున్న బీస్ట్




కోలీవుడ్ స్టార్ విజయ్ తాజా చిత్రం బీస్ట్ ఏప్రిల్ 13న థియేటర్లలోకి రానుంది. బీస్ట్ తమిళంతో పాటు తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదలకు రెడీ అవుతోంది. ఈ మేరకు తాజాగా అన్ని భాషల్లో రిలీజ్ డేట్ కు సంబంధించి విడుదల చేసిన పోస్టర్లలో 'బీస్ట్' అనే టైటిల్ ఉంది. కానీ ఒక్క హిందీలో మాత్రం టైటిల్ ను చేంజ్ చేశారు మేకర్స్. హిందీలో ఈ చిత్రం 'రా' అనే పేరుతో విడుదల కాబోతోంది. హిందీ మార్కెట్ ను, అక్కడి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని 'బీస్ట్'ను 'రా'గా మార్చినట్టు తెలుస్తోంది. నెల్సన్ దిల్ప్‌కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించింది. గత ఏడాది 'బీస్ట్'ను ప్రకటించినప్పటి నుంచే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిరుధ్ సంగీతం అందించిన ఈ సినిమా మ్యూజిక్ ఆల్బమ్ నుండి ఇప్పటికే రెండు పాటలను చిత్ర నిర్మాతలు విడుదల చేశారు. అరబిక్ కుతు ఇంటర్నెట్ ను షేక్ చేయగా, జాలీ జింఖానా సాంగ్ ను ఎంజాయ్ చేస్తున్నారు విజయ్ అభిమానులు. అయితే ఇప్పటిదాకా తమిళంలోనే విడుదలవుతుందని అనుకున్నారు అంతా. కానీ ఈరోజు తాజా అప్డేట్ తో విజయ్ పాన్ ఇండియా రేసులోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడని వెల్లడించారు మేకర్స్. మరి మొదటిసారిగా పాన్ ఇండియా రిలీజ్ కు రెడీ అయిన విజయ్ ఈ సినిమాతో ఎలాంటి రెస్పాన్స్ ను అందుకుంటాడో చూడాలి.





## ఫామ్ హౌజ్‌లో మొక్కలు నాటిన ప్రకాశ్ రాజ్

ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ తన పుట్టిన రోజు సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా శనివారం మొక్కలు నాటారు. షాద్‌నగర్ వద్దనున్న తన వ్యవసాయ క్షేత్రంలో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రీన్ ఇండియా చాలెంజ్ విజయవంతంగా కొనసాగుతున్నదని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో గుర్తుండి పోయేలా తమ పుట్టిన రోజు, పెళ్లి రోజున మొక్కలు నాటుతూ పర్యావరణానికి మేలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా ప్రోత్సహిస్తున్న ఎంపీ సంతోష్‌కుమార్‌ను అభినందించారు. గ్లోబల్ వార్మింగ్ అరికట్టాలన్నా, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలన్న ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రకాశ్‌రాజ్ పిలుపునిచ్చారు.

## నాలుగేళ్లుగా ఒక్క సినిమాలేని కమల్



నటుడు కమల్ హాసన్ నుంచి సినిమా వచ్చి దాదాపు నాలుగేళ్ళు దాటింది. ట్రెండ్‌కు తగ్గట్టుగా కథలను ఎంచుకుంటూ యువ హీరోలకు ధీటుగా సినిమాలను చేస్తుంటాడు. ఏడాదికో సినిమా చేసుకుంటూ నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఇలా పలు విభాగాల్లో పనిచేస్తూ తీరక లేకుండా గడుపు తుంటాడు. లేటెస్ట్‌గా ఈయన నటించిన చిత్రం 'విక్రమ్'. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్, విజయ్ సేతుపతి కీలకపాత్రల్లో నటించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉన్న ఈ చిత్రం జూన్ 3న విడుదల కానుంది. ఈ చిత్రం అనంతరం 'ఇండియన్-2' షూటింగ్ మొదలుకానున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇండియన్-2 షూటింగ్ 30శాతం పూర్తైంది. పలు కారణాల వల్ల ఆగిపోయిన ఈ చిత్రం మళ్ళీ షూటింగ్‌కు సిద్ధం కానున్నట్లు తెలుస్తుంది. వచ్చే ఏడాది ప్రథమార్థంలోపు చిత్రాన్నిపూర్తి చేసి ద్వితీయార్థంలో ప్రేక్షకుల మందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారట. ఇక ఇదిలా ఉంటే కమల్ మరో ప్రాజెక్ట్‌కు సైన్ చేశాడని తెలుస్తుంది. విలేజ్ రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ ప్రాజెక్ట్ ఉండనుందని సమాచారం. కమల్ గతకొంత కాలంగా టెక్నికల్ బ్యాక్‌డ్రాప్ ఉన్న కథలనే ఎంచుకుంటున్నాడు. దాంతో ఫ్యామిలీ ఆడియెన్స్‌కు దూరమౌతున్నాడు. ఈ క్రమంలోనే మళ్ళీ ఫ్యామిలీ ఆడియోన్స్‌కు దగ్గరవ్వాలనే థోరణిలో గ్రామీణ నేపథ్యంలో జరిగే సినిమాను ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి ముత్తయ్య దర్శకత్వం వహించనున్నాడు. ఈయన విశాల్ నటించిన 'రాయుడు' సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం కార్తీతో 'విరుమన్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com